## 29న సిద్దిపేటలో ఉమ్మడి మెదక్ జిల్లా
# అండర్ 14-17లో జూడో క్రీడాకారుల ఎంపిక

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో ఈనెల 29న ఉమ్మడి మెదక్ జిల్లాస్థాయిలో అండర్ 14, అండర్ 17 బాల, బాలికల జూడో క్రీడాకారుల ఎంపిక నిర్వహించడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా పాఠశాల క్రీడల సమాఖ్య కార్యదర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఆసక్తిగల క్రీడాకారులు 29న ఉదయం 10 గంటలకు తగిన ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. 10వ తరగతిలోపు చదువుతున్న విద్యార్థులు పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్, ఇంటర్ చదివే విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్‌తో హాజరు కావాలన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 2న హన్మకొండ జిల్లాలో జరిగే ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు 9494876376, 9246666472 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మనస్థాపంతో బిజెపి కార్యకర్త ఆత్మహత్యా యత్నం

**హత్నూర, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** బీజేపీ నాయకుని అనుచిత వ్యాఖ్యలకు మనస్థాపం చెందిన కార్యకర్త మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హత్నూర మండలం బ్రాహ్మణగూడెంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం బ్రాహ్మణ గూడెం గ్రామానికి చెందిన శేషాద్రి బీజేపీ కార్యకర్తగా కొనసాగుతున్నాడు. ఇటీవల నర్సాపూర్ బీజేపీ అభ్యర్థిగా మురళీధర్ యాదవ్‌ను బీజేపీ అధిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంలో శేషాద్రి వాట్సాప్ గ్రూప్‌లో ఒక పోస్టును పెట్టగా దీన్ని పరిగణలోకి తీసుకున్న హత్నూర మండలానికి చెందిన బీజేపీ నాయకులు తీవ్ర పదజాలంతో దూషించడంతో పురుగుల మందు తాగుతూ సెల్ఫీ వీడియో తీసి గ్రామంలోని గ్రూప్‌లో పెట్టడంతో తెలుసుకున్న గ్రామస్తులు అప్రమత్తమై అతన్ని వెంటనే చికిత్స నిమిత్తం సంగారెడ్డి సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బీజేపీ కార్యకర్త సెల్ఫీ తీస్తూ ఆత్మహత్య యత్నానికి పాల్పడటంతో స్థానికంగా తీవ్ర చర్చనీయాంశం అయింది. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నాడని, ఆరోగ్యం నిలకడగా ఉందని బ్రాహ్మణగూడెం గ్రామస్తులు తెలిపారు.

### 28న సాయంత్రం 4 గంటల తర్వాత
## మల్లన్న ఆలయం మూసివేత

**కొమురవెల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో ఈనెల 28న రాత్రి 1.16 నిమిషాల నుంచి రాత్రి 1.51 నిమిషాల వరకు రాహుగ్రస్త చంద్ర గ్రహణం సంభవించడంతో సాయంత్రం 4.15 నిమిషాల నుంచి ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలు మూసివేయడం జరుగుతుందని ఈవో బాలాజీ తెలిపారు. తిరిగి ఈనెల 29న ఉదయం పుణ్యాహవచనం చేసి దేవాలయం అంతట సంప్రోక్షణ జరిపి అనంతరం ప్రాతః కాల పూజ చేసి దర్శనం ప్రారంభం అవుతుందన్నారు. భక్తులకు ఉదయం 6.30 తర్వాత దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం
**-టిపిసిసి ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి అనిల్‌కుమార్**



విజేతలకు బహుమతులు అందజేస్తున్న గాలి అనిల్ కుమార్

**కొల్చారం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్, అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొల్చారంమండలంలోని చిన్నఘనపూర్‌లో నిర్వహించిన జీపీఎల్ సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. చిన్నఘనపూర్ గ్రామంలో విజయదశమని పురస్కరించుకొని చిన్నఘనపూర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జీపీఎల్ సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. చివరి రోజు మనం, శివాజీ టీంలు పోటీపడగా విజేతగా శివాజీ టీం గెలుపొందింది. విజేత టీంకు టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్, రన్నర్ విజేత టీంకు గజిని వెంకట్‌గౌడ్ సౌజన్యంతో నగదు బహుమతితో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగారావు, శ్రీనివాస్‌గుప్త, పూలబోయిన మల్లేశం, బొబ్బిలి సందీప్, కాంగ్రెస్ మండల యువత అధ్యక్షులు దర్జి రాజు, దుర్గేష్, శ్రీనివాస్, మల్లేశం, ఉపేందర్‌గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయలలో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

**పాపన్నపేట, అక్టోబర్ 24,ప్రభాతవార్త:** ముల్లోకాల మూలపుటమ్మ మమ్మేలు మాయమ్మ దుర్గమ్మ చల్లంగా చూడమ్మ దుర్గమ్మ నామస్మరణతో ఏడుపాయల క్షేత్రం దద్దరిల్లింది. అందరిలో భక్తిభావం.. ఆధ్యాత్మిక వాతావరణం.. ఇది దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయం. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్దపుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో విజయదశమి రోజైన సోమవారం నెలకొన్న వాతావరణం వనదుర్గామాతను దర్శించుకునేందుకు, నూతన పాత వాహనాలక పూజలు నిర్వహించేందుకు భక్తులు వెలాదిగా తరలివచ్చారు. దీంతోపాటు తొమ్మిది రోజులుగా అట్టహాసంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా చివరి రోజైన సోమవారం విజయదశమి రోజున వనదుర్గామాతను రాజరాజేశ్వరి దేవి రూపంలో మెరున్ వస్త్రంతో అలంకరించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టి భక్తులకు అమ్మ దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఆవరణలోని గోకుల్ షెడ్‌లో ప్రతిష్టించిన ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం పల్లకి సేవలో ఊరెగింపుగా తీసుకెళ్లి వనదుర్గామాత ప్రధాన ఆలయం ముందున్న ఏడుపాయల్లో ఒకటైన మంజీరా నదీ పాయలలో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ బాలాగౌడ్, సభ్యులు ఆలయ ఈవో మోహన్‌రెడ్డి, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**వన దుర్గమ్మను దర్శించుకున్న కలెక్టర్, ఎమ్మెల్యే...**



ఏడుపాయల వనదుర్గామతాను దర్శించుకున్న కలెక్టర్ రాజర్షి షా

ఏడుపాయల వనదుర్గామాత సన్నిదిలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. చివరి రోజైన సోమవారం విజయదశమిని పురస్కరించుకొని వనదుర్గామాతను రాజరాజేశ్వరి దేవి రూపంలో మెరున్ వస్త్రంతో అలంకరించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ముగియడంతో ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు విచ్చేసి వనదుర్గామాతను దర్శించుకొని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పాలకమండలి చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డిలు ఆలయ మర్యాదలతో సత్కరించారు.

## భక్తులకు పులిహోర పంపిణీ

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద నోముల మహేందర్ ఆధ్వర్యంలో సంజయ్‌గుప్త సౌజన్యంతో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, గోలి సంతోష్, శివకుమార్, ప్రశాంత్‌కుమార్, శివకుమార్, వెంకటేశం, అత్తెల్లి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో ఘనంగా దసరా సంబరాలు

### రావణ దిష్టి బొమ్మల దహనం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని ఆయా గ్రామాల్లో, పట్టణాలలో సోమవారం దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రజలు దసరా ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం చిన్నా పెద్దా నూతన వస్త్రాలు ధరించి హనుమాన్ దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాలకు వెళ్లి శమి పూజలు చేశారు. పాల పిట్టను చూసి గ్రామాల్లో, పట్టణాలలో ప్రజలు కేరింతలు కొట్టారు. అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. విజయ దశమి సందర్భంగా పట్టణాలతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

**ఉత్సవాల్లో మంత్రి, ప్రజా ప్రతినిధులు, నాయకులు**

దసరా ఉత్సవాల సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు సిద్దిపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నర్సాపూర్ చౌరస్తాతో పాటు రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన రావణాసురుని దిష్టి బొమ్మ దహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, కౌన్సిలర్లు వంగ రేణుక తిరుమల్‌రెడ్డి, నాయిని చంద్రం, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యాల కనకయ్య, పార్టీ శ్రేణులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, తిరుమల్ రెడ్డి, వివిధ పార్టీలనేతలు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్దయెత్తున్న పాల్గొని రావణాసురిని దిష్టి బొమ్మ దహనాన్ని ఆసక్తిగా తిలకించారు.



దసరా ఉత్సవాలలో పాల పిట్టను ఎగరవేస్తున్న మంత్రి హరీష్‌రావు, తదితరులు

**చెడుపై విజయం సాధించడమే విజయదశమి**
**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కెసిఆర్ లేనిది తెలంగాణ లేదని.. చెడుపై విజయం సాధించడమే విజయదశమిని.. ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఉత్సాహం తీసుకురావాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని రంగధాంపల్లిలో దసరా పండుగ ఉత్సవాలలో పాల్గొని రావణదహనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే నర్సాపూర్ హనుమాన్ దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగధాంపల్లిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటకు ట్యాగ్‌లైన్ ఆయిన జిల్లా ఏర్పాటు, గోదావరి జలాలు, రైలు తెచ్చుకున్నామన్నారు. సిద్దిపేట దశాబ్దాల కలలను నిజం చేసుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో సిద్దిపేట నుంచి తిరుపతి, బెంగళూరుకు రైలు సేవలు అందుతాయన్నారు. దేవాలయాల, రిజర్వాయర్ కిల్లాగా సిద్దిపేటను మార్చుకున్నామన్నారు. సిఎం కెసిఆర్ ఆశీస్సులు, ప్రజల దీవెనలతో సిద్దిపేట అదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ పాలపిట్ట కెసిఆర్‌కు అండగా నిలుద్దామన్నారు.

ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, కౌన్సిలర్లు వంగ రేణుక తిరుమల్‌రెడ్డి, నాయిని చంద్రం, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, మచ్చ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యాల కనకయ్య, పార్టీశ్రేణులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, వివిధ పార్టీల నేతలు కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున్న పాల్గొని రావణాసురిని దిష్టిబొమ్మ దహనాన్ని ఆసక్తిగా తిలకించారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

### మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** జిల్లాలో నవంబర్30న జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి వర్గ బేధాలు లేకుండా, అల్లర్లు జరగకుండా ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. మెదక్ పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియం ద్యాన్‌చంద్ చౌరస్తా వద్ద పారా మిలిటరీ దళాల ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభించి పారా మిలిటరీ దళాలలతో కలిసి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, గాంధీనగర్, సుభాష్‌నగర్, దాయరా, ఫతేనగర్, పెద్దబజార్, మజీద్, నవాబ్ పేట, ఓల్డ్ బస్టాండ్, శాంతినగర్, నర్సిఖేడ్ వీధుల అనంతరం మెదక్‌రూరల్ పీఎస్ పరిధిలోని రాచపల్లి గ్రామంలోని వీధుల గుండా కవాతులో పాల్గొన్నారు. అనంతరం పారా మిలిటరీ దళాలకు ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు. రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రకవర్తించిన, గొడవులు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలందరూ ఎలక్షన్ సమయంలో పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, మెదక్ పట్టణ సీఐ వెంకట్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, మెదక్ పట్టణ ఎస్ఐ పోచయ్య, ఎస్ఐలు, పారా మిలిటరీ బలగాలతో పాటు జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.



పారా మిలిటరీ దళాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

## కాళేశ్వరంలో అంతులేని అవినీతికి పాల్పడ్డ ప్రభుత్వం
### మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**అక్కన్నపేట, అక్టోబరు 21, ప్రభాతవార్త :** కాళేశ్వరం నీటిని తెలంగాణలోని మెట్టప్రాంతాలకు తరలించి రైతుల కాళ్లు కడుగుతా అని నమ్మబలికిన తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులో అంతులేని అవినీతికి పాల్పడి ప్రజల సొమ్మును మాయం చేసిందని కరీంనగర్ మాజీ పార్లమెంట్‌సభ్యులు ప్రస్తుత హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గ ఆశావాహ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ప్రాంతంలోని మేధావులను, రైతులను, ప్రజలను కాళేశ్వరం సందర్శనకు తరలించనున్నట్లు ప్రభాకర్ మంగళవారం హుస్నాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. ఇందుకోసం మండలానికి ఒక బస్ చొప్పున తీసుకువెళ్తున్నట్లు చెప్పారు.ఇందుకోసం పోలీసుల అనుమతి కోసం హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ప్రభాకర్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రజాధనం వృధా అయినట్లు ఆరోపించారు.వింది వినోదాల కోసం అనాడు బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు ప్రజలను కాళేశ్వనరం తీసుకువెళ్తే నేడు తాము ప్రాజెక్టులో జరిగిన మోసాలను ప్రజలకు చూపించేందుకు తీసుకువెళుతూ అర్థం చేయిస్తామని ప్రభాకర్‌గౌడ్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మరవిందర్,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవిందర్,కౌన్సిలర్లు వల్లపు రాజు,పున్న లావణ్యసది,పార్టీ మండల అధ్యక్షులు బంక చందు,జంగపల్లి ఐలయ్య,మంద ధర్మయ్య, నాయకులు వెన్న రాజు,బురుగు కిష్టస్వామి,ఎండి హస్సన్,మైదంశెట్టి వీరన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం ప్రాజెక్టు వద్దకు వెళ్లడానికి అనుమతి కోసం పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేస్తున్న పొన్నం ప్రభాకర్‌గౌడ్

# 30న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

### ఆర్థిక, వైద్యశాఖ మంత్రి హరీష్‌రావు

**నారాయణఖేడ్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** ఈనెల 30వ తేదీన జరిగే సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని రహమాన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు నియోజకవర్గంలోని ప్రతి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెరాస ప్రభుత్వం అందజేసిన పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఇంటింటికి ప్రచారంచేసి ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు, నాయకును కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, భారస ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసిందో ప్రజలే గమనించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి డబుల్ లైను రోడ్లు, గ్రామంలో సీసీ, రోడ్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, రైతులకు రైతుబీమా, రైతుబంధు, ఒంటరి మహిళా, మిషన్ భగీరథ,ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్, దళిత బందు, బీసీ బందు, మైనార్టీ బంధు, ఇంటింటికి తాగునీటిని అందించిన ఘనత సిఎం కేసీఆర్‌దే అన్నారు. నారాయణఖేడ్‌లో 60 సంవత్సరాలుగా పాలించిన కాంగ్రెస్‌నాయకులు ఓట్లు దండుకున్నారే తప్ప అభివృద్ధి గురించి పట్టించుకోలేదని అన్నారు. భారస ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నారాయణఖేడ్‌లో మార్కెట్‌యార్డు, ప్రతి మండలానికి మినీ మార్కెట్‌యార్డులు ఏర్పాటుచేసి రైతుల కష్టాలు తీర్చామని అన్నారు. భారాస ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కాఫీ కొడుతున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి తేదేపా పార్టీలో ఉన్నప్పుడు సోనియాగాంధీని నానా బూతు మాటలు మాట్లాడి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి దేవతలుగా పొగడడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటకలో అన్ని అబద్దపు హామీలు ఇచ్చి గెలిచి నేడు ఆ పథకాలను విస్మరించిందన్నారు. నారాయణఖేడ్‌లో 11సార్లు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మంచినీళ్లు ఇచ్చిందా, కరెంట్ ఇచ్చిందా, రైతుబంధు ఇచ్చిందా, కరెంటు ఇచ్చిందా అని అన్నారు. ఈనెల 30 జరిగే సిఎం భారీ బహిరంగ సభను విజయవంతంచేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ పట్టణ మున్సిపల్ చైర్మన్ రుబానీ బేగం నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్, ఎంపీపీ తనయులు రమేష్‌చౌహాన్, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




ఖేడ్‌లో అలయ్ బలయ్ కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు

**సిఎం సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రి...**

ఈనెల 30వ తేదీన జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభ స్థలాన్ని మంత్రి హరీష్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీరెడ్డి, ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. వీరి వెంట నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## దళితులను దగా చేసిన సిఎం కెసిఆర్

**బెజ్జంకి, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** దళితులను దగా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్యాల సుజిత్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమి కోసం గూడెం గ్రామంలో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం ఎంతో కలిచి వేసిందని, దళితులకు మూడెకరాల భూమి ఆశచూపి మోసం చేశారని తెలిపారు. మండలంలో వందపడకల ఆసుపత్రి హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితబంధు పథకం దళితుల్లో చిచ్చుపెడుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకే దళితబంధు అందిస్తున్నారని అరోపించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎస్సీ కార్పొరేషన్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ గృహకల్ప, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌వంటి ఎన్నో పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దసరా సంబరాలు
### -పాటలతో అలరించిన సింగర్ మధుప్రియ



సింగర్ మధుప్రియను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, అక్టోబర్24 ప్రభాతవార్త:** దసరా పండును పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో బీరంగూడగుట్టపై దసరా సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేసి జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం బీరంగూడ గుట్టపైన గల శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ వేదికపై తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రముఖ గాయని మధుప్రియచే నిర్వహించిన పలు కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించే విజయదశమి వేడుకలను మున్సిపల్ పరిధిలో ప్రజలందరి సమక్షంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే జీఎంఆర్ సహాయ సహకారాలతో నాలుగు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజల సహాయ సహకారాలతో మరింత ముందుకు వెళ్దామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తులసిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలి : ఏసిపి వాసాల సతీష్



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

**హుస్నాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార :** వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎసిపి వాసాల సతీష్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో సీఐ ఎర్రల కిరణ్, సెంట్రల్ ఫోర్స్ ఎస్‌బి(సశాస్త్ర సీమ బాల్) అధికారులు, సిబ్బందితో కలసి పట్టణంలో వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో డబ్బు, మద్యం రవాణాజరగకుండా ఉండేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు రూ. 50వేల కంటే ఎక్కువ తీసుకెళితే వాటికి సరైన ఆధారాలు దగ్గర పెట్టుకోవాలని సూచించారు. సరైన ఆధారాలు లేకుంటే డబ్బులు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎవరైనా ఎక్కడైనా మధ్యం,డబ్బు పంచుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే 100కు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇక నుండి 24 గంటలు తనిఖీలు జరుగుతాయన్నారు.తనిఖీల్లో హుస్నాబాద్ ఎస్ఐలు తోట మహేష్, శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ తిరుపతి, అక్కన్నపేట ఎస్ఐ తాంద్ర వివేక్, సెంట్రల్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

**పొన్నం వాహనం తనిఖీ...**

హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఆశావాహ అభ్యర్థి, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ వాహనాన్ని మంగళవారం ఎసిపి వాసాల సతీష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించే తనిఖీలకు ప్రజాప్రతినిధులు అందరూ పోలీసులకు సహకరించాలని ఎసిపి సతీష్ సూచించారు.

## విద్యుత్‌షాక్‌తో పాడి గేదె మృతి

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):** విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామంలో మంగళవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు నర్ర సాయిలుకు చెందిన పాడిగేదె రోజులాగే సోమవారం రాత్రి పొలం వద్ద కట్టివేసి ఇంటికి రాగా మంగళవారం ఉదయం వెళ్లేసరికి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగ ప్రమాదవశాత్తు గేదెకు తగిలి మృతిచెంది ఉంది. రూ.90వేల విలువైన పాడిగేదె మృతితో రైతు ఆర్థికంగా నష్టపోయానని కంటితడి పెట్టాడు. ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. బాధిత రైతును స్థానిక సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిలు కుటుంబం నిరుపేద కుటుంబమని, జీవనోపాధి కొరకు అప్పుచేసి గేదెను కొనుకున్నాడని, గేదె మృతితో రైతు ఆర్థికంగా దెబ్బతిన్నాడని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## మహాకాళి అమ్మవారి ఆలయంలో మంత్రి పూజలు



బేగంపేట అక్టోబరు 24, ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మంగళవారం పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో మంత్రి తలసానికి ఆశీర్వచనం చేసారు. మంత్రి వెంట మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణా గౌడ్ తదితరులు ఉన్నారు.

## బిసి సిఎంను ప్రకటించే పార్టీలకే మద్దతు

**బిసి సంఘాల ఐక్య వేధిక ప్రతినిధులు**




**విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిసి కులాల ఐక్య వేధిక ప్రతినిధులు పిట్ల నాగేశ్, నాగుల శ్రీనివాస్ యాదవ్**

కంటోన్మెంట్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసి పార్టీలకు అతీతంగా బిసి అభ్యర్థులను ఎన్నుకోవాలని బిసి శక్తి సంఘం బిసి కులాల ఐక్య వేధిక కన్వీనర్లు పిట్ల నాగేశ్ ముదిరాజ్, నాగుల శ్రీనివాస్ యాదవ్‌లు తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బిసి ముఖ్య మంత్రిని చేయాలని డిమాండ్ చేశారు. డబ్బు ప్రలోబాలకు లొంగకుండా ఎస్సీ, ఎస్టీ, బిసిలన్నీ ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నేతలు జగన్‌మోహన్ ముదిరాజ్, పిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన కోసం ప్రత్యేక పూజలు



**పూజల్లో పాల్గొన్న గుర్రం పవన్ కుమార్ గౌడ్**

సికింద్రాబాద్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: సనత్‌నగర్ నియోజకవర్గం పద్మారావునగర్ హమాలీబస్తీలో బుధ వారం జరుగనున్న బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, బస్తీ ప్రజలు అందరు బొడ్రాయి ప్రతిష్టించే ప్రదేశంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. బుదవారం ప్రతిష్టాపన కార్యాక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. అలాగే గురువారం బస్తీలో బోనాల ఉత్సవాలను జరుపనున్నట్లు పేర్కొన్నారు.

## సాయిబాబా ఆలయం వద్ద రావణాసురవధ

**హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ కార్పొరేటర్ వీఎస్ఆర్**

చిక్కడపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నిర్మాణ సమితి ఆధ్వర్యంలో ఆలయం ప్రాంగణంలో దసరా పండుగ సందర్భంగా ఆలయం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ధర్మరాజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పెదోళ్ళ గంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రావణాసుర వధ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేలుళ్ల తో కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి చేయూత



ఉప్పల్, అక్టోబరు 24 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన దినసరి కూలి అంజనేయులు కుటుంబానికి బిఎల్ఆర్ ట్రస్ట్ చేయూత అందించింది. ఈ మేరకు మంగళవారం బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు గంధం నాగేశ్వర్‌రావు ద్వారా రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. నెహ్రూనగర్ లో ఉంటున్న అంజనేయులు దినసరి కూలిపనిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. దీంతో వారి కుటుంబానికి చేయూత అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఎల్ఆర్ ట్రస్ట్ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఆలయాలను సందర్శించిన మంత్రి

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త : విజయదశమి సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం నియోజకవర్గం పరిధిలోని పలు ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమీర్‌పేట డివిజన్‌లో గల బల్కంపేట ఎల్లమ్మ ఆవరణం, కుమ్మరి బస్తీలోని హనుమాన్ దేవాలయం, కనకదుర్గమ్మ దేవాలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్‌లు సాయిబాబా గౌడ్, మల్లికార్జునప్ప, ఈటలు నాగరాజు, నరేందర్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, జనరల్ సెక్రటరీ సంతోష్, కమిటీ సభ్యులు బలరాం, మోహన్ నాయుడు, శేఖర్‌రెడ్డి, కూతురు నర్సింహా, శ్రీలత, రాజు, ముదిరాజ్, ప్రభుగౌడ్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.








**మంత్రి తలసానిని సన్మానిస్తున్న సభ్యులు, తుకారాంగేట్ పహాడి హన్‌మాన్ దేవాలయం వద్ద నిర్వహించిన దసరా వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన దసరా వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి, జంపనప్రతాప్ తదితరులు**







**అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, దేవి నవరాత్రి గర్భ, దాండియా వేడుకల్లో పాల్గొన్న డిప్యూటి మేయర్, కట్టమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్**







**దసరా ఉత్సవాలను పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో నిర్వహించిన దాండియా వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, సంఘ్ కార్యాలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న మోహన్‌రావు, నర్సింగారెడ్డి , కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌ను కలిసిన డివిజన్ మహిళలు**

# విజయానికి ప్రతీక విజయ దశమి

**తుకారాంగేట్ దసరా వేడుకల్లో పాల్గొన్న పద్మారావు గౌడ్**

**కంటోన్మెంట్..** దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి తుకారాంగేట్ శ్రీ పహా డి హన్‌మాన్ దేవాలయంలో నిర్వహించిన దసరా వేడుకలకు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క మధు, అధ్యక్షులు కాసుల సుదర్శన్ రెడ్డిల ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్,సీతాఫల్ మండి కార్పోరేటర్ సామల హేమ, బిఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మల్లేశ్, శంకర్, రవి, వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పద్మారావు గౌడ్ రావణ దహనం చేశారు.

**ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : మంత్రి మల్లారెడ్డి**

**కంటోన్మెంట్..** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాల తో ఆరోగ్యంగా జీవించాలని రాష్ట్ర మంత్రి సి.హెచ్.మల్లారెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన దసరా జమ్మి పూజలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త సామల రాఘవరెడ్డి, స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, కార్యదర్శి ప్రభుకుమార్ గౌడ్, వి.ఆర్. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ నంద కిషోర్, కాంగ్రెస్ నాయకులు జీవకన్, మొను కుమార్, నాగేశ్వర్ రావ్, సాయిబాబా యాదవ్, ముఖేశ్‌లు పాల్గొన్నారు. అనంతరం రావణ దహనం చేశారు.

**బోయిన్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో పూజలు చేసిన జంపనప్రతాప్**

దసరా వేడుకలను పురస్కరించుకొని కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి సర్కిల్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆయు ధపూజ నిర్వహించారు.

**చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి: మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**సంజీవరెడ్డి నగర్..** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి జరుపుకుం టామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొ న్నారు. సోమవారం రాత్రి విజయదశమి సంద ర్భంగా సనత్‌నగర్‌లోని సెవెన్ టెంపుల్స్ ఆవరణ లో, దాసారం బస్తీలో నిర్వహించిన రావణ దహనం కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా పల్గొన్నారు. రావణ దహనం అనంతరం నిర్వాహకులు మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు అంతా సుఖసంతోషాల తో జీవించాలని కోరారు. రావణ దహనాన్ని వీక్షిం చేందుకు వేల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ కొలన్ లక్ష్మీ బాల్‌రెడ్డి, నాయకులు కొలన్ బాల్‌రెడ్డి, సరాఫ్ సం తోష్, రాజేష్ ముదిరాజ్, సురేష్‌గౌడ్, శేఖర్, గిరిధర్, కుమార్ పాల్గొన్నారు.

**నిజాంపేట్..** నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిజాంపేట్ రాజధాని స్కూల్ గోశాల వద్ద నిజాంపేట్ మర్వాడి మిత్ర మండల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి గర్బ, దాండియా కార్యక్రమానికి డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పోరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, సురేష్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మర్వాడీ పెద్దలు, మార్వాడి మిత్ర మండలి సభ్యులు, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

**కొంపల్లి..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఎస్సీఎల్ కాలనీలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పల్గొని కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతిని ధులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు**

**ధర్నాచౌక్..** విజయదశమి సందర్భంగా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆలయ సిబ్బంది ఎమ్మెల్యేను పూల మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువ నేత ముఠా జైసింహ, బీఆర్ఎస్ నాయకులు ముచ్చుకుర్తి ప్రభాకర్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

**విజయ దశమిని సందర్భంగా పూజలు చేస్తున్న భజరంగ్‌సేనా ప్రతినిధులు**

**బేగంబజార్..** విజయ దశమిన్ని పురస్కరించుకుని తెలంగాణ భజరంగ్ సేనా ఆధ్వర్యంలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమ్మవారి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా,మహిళా తెలంగాణ అధ్యక్షురాలు రంజనీశ్రీరామ్‌మోహితే,ప్రతినిధులు అజయ్‌నాయుడు,మనోజ్‌మొగలిడి,అభిన్‌తివారి,జగ దీష్‌గౌడ్,సతీష్‌రాజ్, కాజల్ ఖుశ్వంత్, రాఘువకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు**

**తార్నాక..** లాలాగూడలోని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని సంఘ్ స్టోర్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జాయింట్ జనరల్ సెక్ర టరీ జి.మోహన్ రావు, నర్సింగారెడ్డి, చైర్మన్ రాజశేఖర్‌రెడ్డితో పాటు ఉద్యోగులు ప్రత్యేక పూజలు చేశారు. సంఘ్ ఆధ్వర్యంలో కార్మికులు, ఉద్యోగులకు తగిన న్యాయం జరుగుతుందని వారి సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం సంఘ్ కృషి చేస్తుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ్ కార్యదర్శి ఇనాయత్ పాషా, కోషాధికారి రిజ్వాన్, ఐలయ్య, కిషోర్ బాబు, పి.సంతోష్,విష్ణుమూర్తి,రమేష్ యాదవ్, రామ్‌రతన్ పాల్గొన్నారు.




**పూజలు చేస్తున్న భజరంగ్‌సేనా అధ్యక్షులు లక్ష్మన్‌రావుగుప్త**

**నాచారంలో ఘనంగా దసరా వేడుకలు**

**నాచారం..** నాచారం డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఘనంగా దసరా, బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్పోరేటర్, స్టాండింగ్ కమిటి సభ్యురాలు శాంతి సాయిజన్ శేఖర్ స్థానిక ప్రజలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మహిళలు, నాయకులు, కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో కార్పోరేటర్‌ను కలిసి పండుగ సుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో మహిళా నాయకులు ప్రీతిరెడ్డి, సువర్ణ, కామేశ్వరీ, బాలమణి, షాహిన్, అజ్మీరి, భాగ్య, శ్రీలత, సుఖపాల, వాణి, సరస్వతి, సుజాత,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్ సర్కిల్‌లో ఘనంగా దసరా వేడుకలు**

**ఉప్పల్..** ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్ తదితర ప్రాంతాల్లో దసరా సమ్మేళనం వేడుకలను ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రజల ఆనందోత్సాహాల మధ్య టపాసులు కాల్చి దీపావళీని తలపించేలా దసరా పండుగను చేసుకున్నారు. చెడుపై మంచి విజయం సాధించడానికి ప్రతీకగా నిర్వహించే రావణ దహన కార్యక్రమాలు పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. ఉప్పల్ మున్సిపల్ స్టేడియం, పెద్ద మసీదు, చిలుకానగర్, బీరప్పగడ్డ, రామంతాపూర్, హబ్సిగూడ తదితర ప్రాంతాల్లో దసరా ఉత్సవాల సందర్భంగా రావణ దహనం నిర్వహించారు. ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి,దుబ్బ నరసింహారెడ్డి, కంది కంటి అశోక్‌గౌడ్, బజారు జగన్, బోరంపేట కృష్ణ, తెల్కల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావణ దహనం, జమ్మి పూజ, పాలపిట్ట దర్శనం తదితర కార్యక్రమాలు ముఖ్య అతిధుల చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నేతలు పాల్గొన్నారు. అదే విధంగా పెద్ద మసీదు వద్ద ఉత్సవ కమిటి నిర్వహకులు రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, చిందం వెంకటేష్, బోరంపేట రవి, తలారి జహంగీర్, తలారి విజయ్, వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ము న్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా చేయడం హర్షనీయమన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలన



**మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి**

నేరేడ్‌మెట్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: బీఆర్ఎస్ గెలుపుకోసం అందరు కలిసికట్టుగా పనిచేయాలని మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన వివిధ కార్మిక సంఘాల నేతలతో ఆయన ఆత్మీయ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆద్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలన కొనసాగుతుందన్నారు. అభివృద్ధి,సంక్షేమం కొనసాగాలంటే మరో సారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తమకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన వివిధ కార్మిక సంఘాల నేతలకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం జిల్లా బీఆర్ఎస్‌కేవి అధ్యక్షులు సంబు ప్రభాకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు చేరువ అయిన నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అని ఆయన గెలుపునకు అందరు పనిచేయాలని కోరారు. కరోనా సమయంలో కార్మిక ప్రజలకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజయ్య,వివిఎన్ చారి, సిరాజుద్దీన్, సంతోష్ కుమార్, నగేష్, ఫయిముద్దీన్, రమణా రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన హబ్సిగూడ బిజెపి నేతలు

ఉప్పల్, అక్టోబరు 24 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం హబ్సిగూడకు చెందిన మాజీ కౌన్సిలర్లు బొమ్మగోని కైలాసపతిగౌడ్, వి.యాదగిరి, బానోతు గోవర్ధన్‌నాయక్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. బిఆర్ఎస్‌తోనే పేదలకు తగు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు పల్లె రాజ్‌కుమార్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మినారాయణ, కంచి మనోహర్, సుద్దాల నాని, అశ్విన్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీకి కలసి పనిచేయాలి

**ఎమ్మెల్సీ ప్రభాకర్**

ధర్నాచౌక్, అక్టోబర్ 24, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ భారీ మెజారిటీతో గెలుపొందటం కోసం అందరం కలసి పనిచేయాలని ముషీరాబాద్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ ప్రభాకర్ సూచించారు. సోమవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో ముషీరాబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలసి పాల్గొని బీఆర్ఎస్ నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవసారి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతోందని, దీనికై మనమంతా భారీ మెజారిటీతో ముషీరాబాద్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించుకుని, ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు పోటీ లేదని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ ప్రసాద్, రాంనగర్ డివిజన్ అధ్యక్షులు మోజెస్, గాంధీనగర్ అధ్యక్షులు రాకేష్‌కుమార్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాంయాదవ్, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, నాయకులు ఎర్ర సత్యనారాయణ, సుధాకర్‌గుప్తా, శ్రీకాంత్, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా ముగింపు వేడుకలు



**దసరా వేడుకల్లో పాల్గొన్న కె.ఎం ప్రతాప్**

పేట్‌బషీరాబాద్ అక్టోబర్ 24, ప్రభాతవార్త : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో విజయదశమి సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ఎదురుగా రావణ దహన కాండ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిపి అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.ఎం ప్రతాప్ విచ్చేసి అమ్మవారిని అలాగే శ్రీ వేణుగోపాల స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించి, గ్రామ పెద్దలతో కలిసి అలైబలై నిర్వహించారు. అనంతరం జండాను ఆవిష్కరించి, శాంతికి చిహ్నంగా గ్రామ పెద్దలతో కలిసి తెల్ల పావురాలను ఎగురవేశారు. తదనంతరం జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాణసంచాలు పేలుస్తూ రావణ దహనకాండ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ సూర్యోదయానికి ముందే నిద్రలేచి పారిశుధ్య కార్మికులు మన బస్తీలను, కాలనీలను శుభ్రం చేస్తున్నారని, కరోనా సమయంలో కూడా వారు ప్రాణాలకు భయపడకుండా పారిశుద్ధ్యంతో పాటు సోడియం హైపో క్లోరైడ్‌ను శానిటేషన్ చేసి సేవలను అందించినందుకు సర్కిల్ 25కుత్బుల్లాపూర్ (ఎస్ఎఫ్ఏ) శానిటేషన్ సూపర్వైజర్లను శాలువాతో సత్కరించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాప అధ్యక్షులు కెపి విశాల్ గౌడ్, కుత్బుల్లాపూర్ గ్రామ పెద్దలు, శ్రీరామాంజనేయ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు త్వరగా బెయిల్ రావాలని ప్రత్యేక పూజలు

చిక్కడపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త: మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు త్వరితగతిన న్యాయస్థానంలో బెయిల్ మంజూరు కావాలని ఆకాంక్షిస్తూ మాజీ కార్పొరేటర్, సికింద్రాబాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పలుస బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఆత్మబంధు, కల్యానందపీఠం పీఠా ధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ వారి శిష్యబృందం నాగరాజుశర్మ, సాయినాథశర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో చండీహోమం కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛమైన పాలన రావాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలని, రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉందని అన్నారు. చంద్రబాబుపై అక్రమంగా కేసులు బనాయించి జగన్ ప్రభుత్వం అరెస్టు చేయించిందని, ఇది ఎంతో కాలంగా ఈ ప్రభుత్వం మనుగడ సాధించదని అన్నారు.

## దళిత జాతులను సిఎంగా చేయడమే పార్టీ లక్ష్యం

**దళిత బహుజన పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల**



**ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేస్తున్న వడ్లమూరి కృష్ణస్వరూప్**

సైఫాబాద్, అక్టోబరు 24 ప్రభాతవార్త:తమ పార్టీ అధికారంలోకి వస్తే దళిత జాతులైన ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ముఖ్యమంత్రి పదవి సాధించిపెట్టడమే తమ పార్టీ లక్ష్యమని, ప్రజలందరికి ఉచితంగా విద్య, వైద్యం అందిస్తామని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి సామాజిక వర్గాలకు అన్ని జీవన, సామాజిక రంగాలలో సోషల్ జిస్టిస్ అమలు చేస్తామని, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళా, మేధావుల హక్కులు అమలు, రక్షణ, పౌరులందరికి సామాజిక రక్షణ కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. దళిత జాతులకు రక్షణ కల్పించడం, ఎస్సీ, ఎస్టీ చట్టంను పటిష్టంగా అమలు చేయడం, నిందితులను కఠినంగా శిక్షించడం, వ్యవ సాయ, పారిశ్రామిక, పర్యావరణ రంగాలను అభివృద్ధి చేయడం, పౌరులందరికి ఆరోగ్యం రక్షణ, సంక్షేమం, జీవన అవకాశాలను ఉచితంగా కల్పిస్తామని, ఎస్సీ, ఎస్టీ, బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజ్వేషన్‌ల శాతాన్ని 80 శాతానికి పెంపుదల పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం సాధనకు కృషి, భూమిలేని పేదలందరికి రెండు ఎకరాల భూమి పంపిణి, భూసంస్కరణ చట్టాన్ని ఖచ్చింతంగా అమలు చేయడం, సొంత ఇల్లులేని వారికి ఐదు సెంట్లు భూమిపంపిణి, గృహం ఉచితంగా నిర్మించడం, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామన్నారు. విద్యా, ఉద్యోగ, ఆరోగ్య రంగాలకు బడ్జెట్‌లో 50 శాతం నిధులను కేటాయిస్తామని, తెలంగాణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్‌లు, కోర్టుల్లో అవినీతి, అక్రమా లకు పాల్పడుతున్న అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ ఎన్నికల కమిటీ అధ్యక్షుడు వి.ఎల్.రాజు పాల్గొన్నారు.

## దుర్గమ్మ నాగదేవత ఆలయంలో 1లక్ష, 9వేల,116లకు లడ్డు కైవసం



**వివేకానంద నగర్‌లోని దుర్గమ్మ నాగదేవత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో రూ.1లక్ష,9వేల,116లకు లడ్డు కైవసం చేసుకున్న ఆలయ కమిటి సభ్యులు కలవల ఏడుకొండల దంపతులు**

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 24, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివేకానంద నగర్‌లోని దుర్గమ్మ నాగదేవత ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా జరిగిన లడ్డు వేలంపాటలో రూ.1లక్ష,9వేల,116లకు ఆలయ కమిటి సభ్యులు కలవల ఏడుకొండలు దంపతులు లడ్డును కైవసం చేసుకున్నారు. అదేవిధంగా జీన్‌లాల్ దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో బిజేపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ పులిగోళ్ళ శ్రీలక్ష్మీ యాదవ్, పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్, ఆలయ కమిటి సభ్యులు ములుగు పద్మారావు, రామకృష్ణ, సిరికి శ్రీనువాస్, గంగుమళ్ళ వరప్రసాద్, పోలిశెట్టి శ్రీనువాస్, రాజు, బొంతు హరికృష్ణ, రవి, సూర్యనారాయణ, జగన్నాధం, చిలకల కృష్ణారెడ్డి,డివిజన్ యువజన విభాగం అధ్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి, సత్యనారాయణ, కేశవరావు, చెల్లయ్య, భూషన్‌రావు, పి.శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

## ఘనంగా అమ్మవారి శోభాయాత్ర

**కొమురవెల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో దేవీ త్రిరాత్రోత్సవాలు ఘనంగా ముగిశాయి. 9 రోజుల పాటు నిత్య పూజలందుకున్న దుర్గాదేవిని సోమవారం శోభాయాత్రగా తీసుకెళ్లి దేవాలయ పుష్కరిణి ధర్మగుండంలో త్రిశూల స్నానంతో పరిసమాప్తి గావించారు. కార్యక్రమంలో అలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్యవేక్షకులు చంద్రశేఖర్, అలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్, మల్లయ్య, రవి, భాస్కర్, మనోహర్, వినయ్‌కుమార్, బసవేశ్వర్, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు రాం రాం.. కాంగ్రెస్‌లో చేరిక



బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్న దృశ్యం

**బెజ్జంకి, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు పాపయ్యాగారి లక్ష్మణ్, కంది పోచయ్య, మిరుదొడ్డి మల్లేశం, ఎల్కంటి భాస్కర్‌రెడ్డిలు మంగళ వారం పార్టీ నాయకులు చెట్టి రాజు ఆధ్వర్యంలో ఆ పార్టీకి రాంరాం చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరినవారికి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్, మానాల రవి, దోనె వెంకటేశ్వరరావు,నాగరాజు పాల్గొన్నారు.

## జగదేవ్‌పూర్‌లో ముదిరాజ్‌ల అలై బలై



జగదేవ్‌పూర్‌లో అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్‌లు

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):** విజయదశమి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్‌ల అలై బలై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకరినొకరు జమ్మిపంచుకుంటూ ఆలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు మాట్లాడుతూ ముదిరాజ్‌ల రాజకీయ భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు హేమ సురేష్, ముఖ్య సలహాదారులు బలరాం ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఉపాధ్యక్షుడు పిట్టల నర్సింలు, ముదిరాజ్ జెఎసి గజ్వేల్ ఉపాధ్యక్షుడు బరిగె నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, పరమేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు మంజుల రమేష్, కనకలక్ష్మి చంద్రం, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బరిగె నర్సింలు, బాలయ్య, ఎల్లేశ్, బాలరాజు, రమేష్, జంగ రాజు, నరేష్, నర్ర స్వామి, శ్రీను, నాయకులు దాసు, కిషన్, వెంకటేష్, బాబు, నర్సింలు, దమోదర్, రఘుపతి, రామచంద్రం, మహేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాధరి క్షేత్రంలో ప్రతాప్‌రెడ్డి పూజలు



సరస్వతి అమ్మవారిని దర్శించుకుంటున్న ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):** మండలకేంద్రమైన వర్గల్‌లోని శ్రీ విద్యాసరస్వతి అమ్మవారిని విజయదశమి సందర్భంగా సోమవారం రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసరస్వతి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పచ్చని పాడిపంటలతో తులతూగాలని అన్నారు. ప్రతాప్‌రెడ్డి వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న యువకులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 24,ప్రభాతవార్త:** మండల పరిధి శాలిపేట గ్రామానికి చెందిన యువకులు సర్పంచి పోచయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో మంగళవారం నాడు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి ఖండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం గౌడ్, మాలే వెంకటేశం, తిరుపతి మాలే యాదగిరిలు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా విజయదశమి వేడుకలు

**గజ్వేల్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ప్రజలు విజయదశమి పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వివిధ దేవాలయాల్లో విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పాలపిట్టను దర్శించుకొని పూజలు నిర్వహించిన జమ్మి(బంగారం)ను తీసుకున్నారు. అనంతరం ఒకరికొకరు బంగారంను ఇచ్చిపుచ్చుకొని ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



జమ్మి చెట్టుకు ఆకు తెంపుకుంటున్న దృశ్యం

# అంబరాన్నంటిని దసరా సంబరాలు

**నంగునూరు/సిద్దిపేట రూరల్/సిద్దిపేట అర్బన్/ మిర్‌దొడ్డి/కొమురవెల్లి/అక్టోబర్ 24, ప్రభాతవార్త**

దసరా పండగ సంబరాలు సోమవారం అంబ రాన్ని అంటాయి. ఊరూరా దసరా వేడుకలతో కళ కళలాడాయి. సాంప్రదాయబద్ధంగా చిన్నాపెద్ద తేడా లేకుండా దసరా ఉత్సవాల్లో ఆనందంగా పాల్గొన్నారు. నూతన వస్త్రాలను ధరించిన ప్రజలు డప్పు వాయిద్యాలతో దసరా వేడుకలకు తరలివెళ్లారు. పాలపిట్ట దర్శనం, శమీపూజతో పాటు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంగునూరు, పాలమాకుల, రాజగోపాల్‌పేట, గట్లమల్యాల, నర్మెట్ట, అక్కెనపల్లి, బద్దిపడగల్లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ చావడీల వద్ద వేడుకలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రారంభించారు. పురాతన రాజగోపాల్ పేట కోటగడివద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### సిద్దిపేట రూరల్, అర్బన్ మండలాల్లో...

చెడుపై మంచి సాధించే విజయంగా చెప్పుకొనే దసరా పండుగను సిద్దిపేట రూరల్, అర్బన్ మండలాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో దసరా పండుగను ఆనందోత్సహాల మధ్య నిర్వహించుకున్నారు. కొత్త బట్టలు ధరించి చెరువు గట్టుల చెంతకు వెల్లి పాల పిట్టను దర్శించుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన జంబి చెట్టుకు పూజలు నిర్వహించగా, జంబి ఆకుకోసం పోటీపడ్డారు. జంబి ఆకుతో కుటుంబీకుల ఆశీర్వాదం అందుకొని, స్నేహితులతో పండుగ శుభాకాంక్షాలు తెలుపుకున్నారు.

### మిర్‌దొడ్డిలో...

దసరాసంబరాలు మిర్‌దొడ్డి మండలంలో ఘనం గా జరిగాయి. నూతన వస్త్రాలు ధరించిన చిన్న పెద్దా ఒకరి నొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాలపిట్టను వీక్షించారు. ఆలయాలు కిటకిటలా డాయి. దసరా ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### కొమురవెల్లిలో...

కొమురవెల్లి మండలంలోని అయా గ్రామాల్లో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నా పెద్దా కొత్త బట్టలు ధరించి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్దల ఆశీస్సులు పొందారు. ఆయా గ్రామాల్లో పొలిమేరలకు వెళ్లి పాలపిట్టను సందర్శించుకొన్నారు. శమీ పత్రాలు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకున్నారు.

### మల్లన్న ఆలయంలో ఘనంగా శమీ పూజ

మండల కేంద్రంలోని మల్లన్న అలయంలో విజయ దశమి సందర్భంగా సోమవారం శమీ పూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అలయ ఈవో బాలాజీ, ఏఈఓ వైరాగ్యం అంజయ్య, ప్రధాన అర్చకులు మల్లికార్జున్, అర్చకులు, గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### జగదేవ్‌పూర్ మండలంలో...

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని చాట్లపల్లి, బిజివెంకటాపూర్, వట్టిపల్లి, తీగుల్‌నర్సాపూర్, గొల్లపల్లి, అంతాయగూడ తదితర గ్రామాల్లో ప్రజలు విజయ దశమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో యువకులు, చిన్నారులు దసరా పండుగ రోజు పాలపిట్టను చూడడానికి నడుచుకుంటూ అడవి వైపు వెళ్లి పాలపిట్టను సందర్శించి చప్పట్ల ద్వారా సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ముస్లీం సోదరులు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. చాట్లపల్లిలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, సర్పంచ్ రాచర్ల నరేష్ ఆధ్వర్యంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డప్పుచప్పుళ్ళతో గడిమైసమ్మ వద్దకు వెళ్ళి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. తదనంతరం జమ్మి వృక్షం వద్ద పూజారులు పూజలు నిర్వహించి జమ్మి పంచుకొని ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, కొండపోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ న్యాలమడుగు హన్మంతరెడ్డి, గ్రామ నాయకులు బరిగె నర్సింలు, అన్నెబోయిన లక్ష్మణ్, కదుర్ల అంజయ్య, దేశాయ్‌రెడ్డి,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

### గ్రామ గ్రామన షమీ పూజలు, రావణ దహనాలు

**పాపన్నపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**

దసరా సంబరాలు అంబరాన్నంటాయి. షమీ పూజలు, రావణ దహనకార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. పాపన్నపేటతోపాటు ఆయా గ్రామాల్లో సోమవారం రోజు దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే పాలపిట్టను చూడటానికి తరలివెళ్లారు. సాయంత్రం వేళ ధ్వజాలతో శోభాయాత్రగా గ్రామాల్లోని మైదానాలకు వెళ్లి జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఘనంగా పూజలందుకున్న దుర్గమ్మకు సాయంత్రం వేళ నిమజ్జన కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.



పాలపిట్ట సందర్శనకు వెళ్తున్న గ్రామస్తులు



కొమురవెల్లి మల్లన్న ఆలయంలో శమీ పూజ నిర్వహిస్తున్న దృశ్యం



చాట్లపల్లిలో జమ్మి వృక్షానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న శ్రీరామ్ శ్రీకాంత్

## బిజెపి సభను జయప్రదం చేయండి

**వర్గల్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్ మొదటి భారీ బహిరంగ సభను ఈనెల 26వ తేదీ గురువారం గజ్వేల్‌లోని ఎస్ కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని వర్గల్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ సభకు మండలంలోని పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, కుమ్మరి రమేష్, బిజెవైఎం, ఓబిసి, కిసాన్ మోర్చాల అధ్యక్షులు రవీందర్‌గౌడ్, ఉప్పరి శేఖర్, కాయిత రాజు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట

**-ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):** మైనార్టీల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట వేశారని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మదీన ఫంక్షన్‌హాల్‌లో మండల కో-ఆప్షన్ సభ్యులు, మజీద్ కమిటీ సదర్లు, ఇమామ్ మౌజన్ల సమావేశం నిర్వహించగా మైనార్టీలు సిఎం కెసిఆర్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణ పత్రాన్ని ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌లు మాట్లాడుతూ మైనార్టీల కోసం కెసిఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. షాదిముబారక్, మైనార్టీ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నారని, గజ్వేల్‌లో షాదిఖానా, మదీన కాంప్లెక్స్ నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, మజీద్ కమిటీ సదర్ సయ్యద్ యూసుఫ్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు జాఫర్‌ఖాన్, నాయకులు విరాసత్‌అలీ, రాష్ట్ర యూత్ నాయకుడు జుబేర్, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, ఏఎంసి డైరెక్టర్ మతీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌లకు ఏకగ్రీవ తీర్మార పత్రం అందజేస్తున్న మైనార్టీలు



సమావేశంలో పాల్గొన్న మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ నాయకులు

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**

**కౌడిపల్లి, అక్టోబర్ 24.ప్రభాతవార్త:** వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని 80 సీట్లు తగ్గకుండా బ్రహ్మాండంగా గెలుపొందుతామని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు అన్నారు. కౌడిపల్లిలో చిలుముల సుహాసినిరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య ఈతిథిగా ఆయన హాజరయ్యారు ఈసందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ చిలుముల సుహాసిని రెడ్డి, శేషసాయిరెడ్డిలను కాంగ్రెస్ పార్టీలోకి ఇన్వాయిట్ చేయడానికి వచ్చానని తెలిపారు.సిపిఐ పెద్దలు ఆరుసార్లు ఎమ్మెల్యేగా చేసిన విఠల్‌రెడ్డి నాకు తండ్రిలాంటివాడని, చాలాదగ్గరగా ఉండేవాడని ఎప్పుడు పిలిచిన హన్మంత రావు అని పిలిచేవాడని, ఇంటికి వచ్చెవారు నాకు స్మార్మాట్ బిల్డింగ్ లో పోటీ చేసేటప్పుడు పూర్తి మద్దతు విఠల్‌రెడ్డి తెలిపాడనిఅన్నారు.వారిని నాకంఠంలో ఊపిరి ఉన్నంత వరకు మరిచిపోనని,ఆయన కోడలు చిలుముల సుహాసిని రెడ్డి సిపిఐ టైంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు మహిళా అధ్యక్షురాలిగా చేశారు. టిఆర్ఎస్ పార్టీలో ఒక కమిట్మెంట్‌తో టిఆర్ఎటస్ పార్టీలోకి తీసుకోవడం జరిగింది. పోటీలో టికెట్టు ఇస్తామని మోసం చేయడం జరిగిందని,మంచి పొజిషన్ ఇస్తామని ఇయ్యలేదు, చిలుముల శేషసాయిరెడ్డి యూఎస్ నుండి వచ్చి చిలిపిచెడ్ జడ్పిటీసీగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మూడున్నర సంవత్సరాలకే టిఆర్ఎస్‌పార్టీ ఇచ్చిన రెస్పెక్ట్‌నచ్చక రాజీనామా చేశాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వస్తె మంచి బవిష్యత్తు ఉంటుంది. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే 80 సీట్లు తగ్గకుండా బ్రహ్మాండంగా మెజార్టీ సాధిస్తామన్నారు.గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అధికారం వస్తుందని అక్క సుహాసినిరెడెక్డి రేపు మంచి భవిష్యత్తు ఉంటుందని రాబోయే రోజుల్లో అందరం కలిసి కట్టుగా పనిచేసి అధికారం తీసుకు వద్దామని అన్నారు. సుహాసిని అక్కను కాంగ్రెస్ పార్టీ కాపాడుతుందన్నారు. ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పౌండర్ కీర్తిశేపులు కిషన్‌రెడ్డి ఉండెవాడని అన్నారు. కెసిఆర్ గుంతల రోడ్లలో వచ్చి కిషన్ రెడ్డి ఇంట్లో నే టిఆర్ఎస్ వ్యూహరచన చేశారన్నారు.నర్సాపూర్ గడ్డమీద సుహాసినిరెడ్డి, శేషసాయిరెడ్డి కీర్తశేషులు విఠల్‌రెడ్డి మూలాలు ఈప్రాంతంలోనే చైతన్యవంత కుటుంబం నేడు కాంగ్రెస్‌లోకి రావడం గర్వపడుతున్నామని అన్నారు.కార్యక్రమంలో ఆవుల రాజిరెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ నర్సిరెడ్డి,భూపతిరెడ్డి, ఆంజనేయులుగౌడ్,మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, చిలిపిచెడ్ అధ్యక్షులు నారాయణరెడ్డి,చందం కృష్ణాగౌడ్,కోఆప్షన్ మెంబర్ అన్వర్, మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కౌడిపల్లి, చిలిపిచెడ్ మండలాల యువకులు పాల్గొన్నారు.

### మంత్రి మల్లారెడ్డికి దసరా పండుగ శుభాకాంక్షలు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త :** మండలంలోని కొర్రెముల గ్రామానికి చెందిన పంచాయతీ సభ్యులు దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి మల్లారెడ్డిని మంగళవారం కలిసి పండుగ శుభాకాంక్షాలు తెలిపినట్లు పేర్కొన్నారు. మంత్రి మల్లారెడ్డిని కలిసిన పంచాయతీ వార్డు సభ్యుల్లో యెరుకల దుర్గారాజ్ గౌడ్, జువ్వ స్వామి, పర్నాటి బాబు ఉన్నారు.



మాట్లాడుతున్న తొడుపునూరి రమేష్

## గజ్వేల్‌లో ఈటెల రాజేందర్ గెలుపు ఖాయం

**మర్కుక్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):** పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచక దోపిడీ పాలనలో గజ్వేల్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మర్కుక్ మండల బిజెపి అధ్యక్షుడు తొడుపునూరి రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురయ్యారని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలను, రైతులను, ఉద్యోగులను, నిరుద్యోగులను, కార్మికులను సిఎం కెసిఆర్ నమ్మించి మోసం చేశారని అన్నారు. ప్రస్తుతం గజ్వేల్ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్‌ను నమ్మే స్థితిలో లేరని, భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి తిరుపతిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేందర్‌సింగ్, దళిత మోర్చా అధ్యక్షుడు సామెల్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి.ఖదీర్, బిజెవైఎం అధ్యక్షుడు పత్తి మహేష్, ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట ప్రవీణ్, దర్శనాల శ్రీనివాస్, రాజు, కరుణాకర్, ముక్కిడి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మాదిగల విశ్వరూప సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ**



సదస్సు కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**గజ్వేల్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):** వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న అలంపూర్ నుండి హైద్రాబాద్ వరకు మందకృష్ణ మాదిగ చేపట్టిన పాదయాత్ర ఈనెల 28న ప్రజ్ఞాపూర్‌కు చేరుకుంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ, ఎంఈఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షుడు సల్ల శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్‌లోని ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల వద్ద 28వ తేదీన జిల్లా సన్నాహక సదస్సుకు మాదిగ మేధావులు, ఉద్యోగులు, అంబేద్కర్ సంఘం, దండోరా నాయకులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.అనంతరం సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పరిపల్లి నాగభూషణం, పోతగళ్ళ లింగం, ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు గుండ్ర నర్సయ్య, సాయి, రాములు, నర్సింలు, యాదగిరి, చిన్న నర్సయ్య, రాజి లక్ష్మినర్సయ్య, మల్లయ్య, శివ్వని ఎల్లం, భూమని ప్రశాంత్, నర్సి రవి, మల్లేశం పాల్గొన్నారు.

### పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితురాలికి అందించిన ఎస్ఐ

**హుస్నాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** మండలంలోని ఇప్పల తండాకు చెందిన మహిళ మాలోతు సునిత గత ఐదు రోజుల క్రితం తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుని అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్‌ను సంప్రదించగా ఆయన ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సిఈఐఆర్.జివోవి.ఇన్‌లో ఐఎంఈఐ ద్వార దరఖాస్తు చేసుకోగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లో ఫోన్ దొరికిన వ్యక్తి వేరే సిమ్‌కార్డు వేసిన విషయం తెలుసుకుని ఆ వ్యక్తితో మాట్లాడి ఫోన్ స్వాదీనం చేసుకుని మంగళవారం ఎస్ఐ వివేక్ బాధిత మహిళకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లు ఎవరు పోగొట్టుకున్నా, ఎవరైనా దొంగిలించినా సిఈఐఆర్‌లో ధరఖాస్తు చేసుకుంటే ఆ ఫోన్‌ను స్వాదీనం చేసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. పోర్టల్‌ను బాదితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### అమ్మా మీ బిడ్డను ఆశీర్వదించండి

**నందిగామ అక్టోబర్ 24,ప్రభాతవార్త :**

అమ్మా మీ బిడ్డగా వచ్చాను...నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపమని షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో వినూత్న ప్రచారం చేస్తున్నారు.గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా నందిగామ మండలం తాటిగడ్డ తండాలో ప్రచారం చేశారు. వరంగల్ రైతు,హైదరాబాద్ యూత్ డిక్లరేషన్,చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌తో పాటు 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు వీటికి ఆకర్షితులై ప్రజలు పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.ప్రతి పేదవారికి ఆరు గ్యారంటీ పథకాలు అందుతాయని అన్నారు.ప్రచారంలో ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,దేపల్లె కుమార్ గౌడ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాత్లవత్ శ్రీను,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,రూప్‌సింగ్ జపెట్టావత్ తౌర్య,జెట్టావత్ వినోద్,తదితరులున్నారు.

# మెదక్ అభివృద్ధిని గాలికి వదిలేసిన ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 24,ప్రభాతవార్త:**

మైనంపల్లి రోహిత్ వయసులో చిన్నోడైనా... ప్రజలకు సేవ చేస్తున్నాడని మెదక్ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. సోమవారం మండల పరిధి గజగట్లపల్లిలో గ్రామంలోని యువకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే జంగరాయి సొసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సాన సత్యనారయణ,రంగరావులు మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనంపల్లి సోషల్ సర్విస్ ద్వారా రోహిత్‌రావు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని, ఈ సేవా కార్యక్రమాలు ఇలానే ఎప్పటికీ కొనసాగుతాయన్నారు. తల్లితండ్రులులేని పిల్లలకు 25వేల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇండ్లు లేని వారికి కూడ ఇళ్లు కట్టించాడన్నారు. అలాగే గ్రామాలలో బోర్లు వేయించాడని వివరించారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చకు సిద్ధమన్నారు. మెదక్‌ను ముంచి సిద్దిపేటను అభివృద్ధి చేసుకుంటున్నారని, మెదక్ నుంచి ప్రభుత్వ కార్యాలయాలను తరలించి ఇక్కడి ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. మైనంపల్లి చేసిన సేవలు ఎంటో ప్రజలకు తెలుసని, మండలంలో ఎ గ్రామంలో మైనంపల్లి సేవా కార్యక్రమాలు లేవని నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటామన్నారు. పదిహెను ఇరవై సంవత్సరాల క్రితం నుండే సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నామన్నారు. మల్కాజ్‌గిరి వెళ్లినప్పటికి తన సేవా కార్యక్రమాలను కొనసాగించానని తెలిపారు. దళిత బంధు,బీసీ బంధు పేరుతో మోసం చేస్తున్నారని, మండలంలో ఎంత మందికి బీసీ బంధు, దళిత బంధు ఇచ్చారో చర్చకు సిద్దమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు కూలిపోయే పరిస్థితికి వచ్చిందని, కాళేశ్వరప్రాజెక్టు అవినితితో వెళకోట్లకు ఎదిగిపోయారన్నారు. మైనంపల్లి రోహిత్ మెదక్ బిడ్డగా వస్తున్నాడని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు సునితా, ప్రసాద్‌గౌడ్,నాయకులు, గంగా నరెందర్, గోపాల్‌రెడ్డి, అరుణ, మేడి గణేష్, రాజశేఖర్, ప్రభాకర్, గుడ్డు, సుధాకర్ తదితరులున్నారు.

**మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



ఎమ్మెల్యే హనుమంతరావు సమక్షంలో పార్టీలో చేరుతున్న యువకులు



బిఆర్ఎస్‌లో చేరిన మల్లికార్జున్‌పల్లి కాంగ్రెస్, బిజెపి నాయకులు

## బిఆర్ఎస్‌లో చేరిన మల్లికార్జున్‌పల్లి నాయకులు

**మునిపల్లి, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మండలంలోని మల్లికార్జున్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం బిఆర్ఎస్ యువ నేత కార్తీక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. గ్రామానికి చెందిన నక్క బుచ్చన్న, వార్డు సభ్యులు చాకలి రాజేందర్, చాకలి మల్లయ్య, బిజెపి నాయకులు చాకలి పాపయ్య, చాకలి మల్లయ్య, ఎరుకలి రవీందర్, ఎరుకలి జగన్, సలావుద్దీన్, ముసాపేట నర్సింలు, భానుప్రసాద్, తుల్జారాం, ముత్తానంద్‌లకు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఇదిలాఉండగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన చంద్రయ్య స్వామి, చాకలి రాములు తిరిగి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాకలి మల్లికార్జున్, నాయ కులు శ్రీకాంత్‌గౌడ్, వజీర్, బుచ్చయ్య, కుమార్, మురళీ, సంగమేశ్వర్, బోయిని మల్లికార్జున్, తుకారాం, ధన్‌రాజ, దేవదాసు, షబ్బీర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** హవేళిఘనపూర్ మండల పరిధిలోని గాజిరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామాగౌడ్ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామాగౌడ్ మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అరిగె పోచయ్య, సాప శ్రీనివాస్, నర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



దుర్గామాత అమ్మవారిని దర్శించుకుంటున్న నీలం మధు ముదిరాజ్

**అమీన్‌పూర్, అక్టోబర్ 24ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలటీ పరిధిలోని నరేంద్ర కాలనీతోపాటు ఇస్నాపూర్ గ్రామంలో సెంట్రింగ్ యూనియన్ ఏర్పాటు చేసిన దేవివిగ్రహాలను నీలం మధుముదిరాజ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాలకు ప్రతీకగా విజయదశమి వేడుకలను, నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, జనార్ధన్, రమేష్, వీరేష్, రాములు, రఘు, కొమురయ్య, కొండల్‌రెడ్డి, చిన్నారావు, యాదగిరి, కాలనీవాసులు, యూనియన్ సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### -నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి



దుర్గామాతను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కౌల్చారం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. కౌల్చారం మండలంలోని పలు గ్రామాల్లో విజయదశమి పురస్కరించుకొని దుర్గామాతలను దర్శించుకున్నారు. రాంపూర్,కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి గ్రామాల్లో విజయదశమి పురస్కరించుకొని దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, యువత విభాగం అధ్యక్షులు సంతోష్‌రావు, యువనేత రవితేజారెడ్డి, గజిని వెంకట్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచి రామ్‌రెడ్డి, ఏడుపాయ డైరెక్టర్లు కొమ్ముల యాదాగౌడ్, బాగారెడ్డి, నాయకులు కాశీనాథ్, నర్సింలు, సిద్ధిరాములు, గోవర్ధన్, యాదగిరి, సురేష్, దొడ్ల ఆంజనేయులు, ఆరె రవీందర్,జంగిటి పోచయ్య, గజిని వెంకట్‌గౌడ్, సొసైటీ చైర్మన్ సామల యాదగిరి, గోవర్ధన్‌రెడ్డి, సంతు, పైడి శ్రీధర్‌గుప్త, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**పాపన్నపేట, అక్టోబర్ 24,ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన ఇరువురు బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. పాపన్నపేటకు చెందిన వడ్డెర పోశవ్వ, కుంటిగారి రామవ్వలు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తరపున మాజీ సర్పంచి ఇమానియల్ అందచేశారు.

## అలై బలైలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని స్థానియ సాయి బాలాజీ గార్డెన్‌లో దసరా పండుగ సందర్భంగా మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్ అలై బలై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. అలాగే పెద్దసంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి మైనంపల్లి హనుమంతరావు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గూడూరు కృష్ణాగౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సురేందర్‌గౌడ్, తిమ్మనగారి అనిల్, బొజ్జ పవన్, జీవన్‌రావు, మాజీ కౌన్సిలర్ అరునార్తి వెంకటరమణ, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మైనంపల్లి రోహిత్



రామచంద్రాపురంలో రావణా సురుడిని దహనం చేస్తున్న కార్పొరేటర్



న్యాల్‌కల్‌లో భవాని మాతను పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం



మెదక్ పట్టణంలో విజయ దశమి వేడుకల దృశ్యం

# ఘనంగా దసరా పండగ..రావణాసురుడి దహనం

**పుల్కల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం దసరా పండగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు నూతన వస్త్రాలను ధరించి సాయంత్రం వేళలో డప్పుచప్పుళ్ల మధ్య జమ్మి వృక్షం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి ఆకులను తీసుకుని స్వగృహాలకు చేరుకున్నారు. బంధవులు, స్నేహితులు జమ్మి ఆకులు అందిస్తూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శివంపేట గ్రామంలో జమ్మి వృక్షానికి పూజలు నిర్వహించి రావణాసురుడి దిష్టిబొమ్మను దహనం చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సింగూర్, పెద్దారెడ్డిపేట, పుల్కల్ ఇటికాల్ తదితర గ్రామాల్లో దసరా పండగను ఘనంగా జరుపుకున్నారు.

**రామచంద్రాపురం డివిజన్‌లో...**

**రామచంద్రాపురం, అక్టోబరు 24, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజికాలనీలో విజయదశమి పర్వదినం సందర్భంగా జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలను కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జమ్మి వృక్షానికి పూజలు నిర్వహించి సొసైటీ కార్యాలయంలో రావణాసురుడి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.

**మనూర్ మండలంలో...**

**మనూర్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం దసరా పండగను ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు నూతనవస్త్రాలు ధరించి గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు నిర్వహించి సాయంత్రం జమ్మి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి ఆకులను తీసుకుని స్వగృహాలకు చేరుకున్నారు. ఇంట్లో, బంధవులు, స్నేహితులు, సన్నిహితులకు జమ్మి ఆకులను అందచేస్తూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల నుంచి విద్య, ఉద్యోగ, ఉపాధికి వలస వెళ్లినవారు స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

**రామచంద్రాపురంలో...**

**రామచంద్రాపురం, అక్టోబరు 24, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్‌లోని ఆయా కాలనీలో సోమవారం దసరా పండగను ఘనంగా జరుపుకున్నారు. రామచంద్రాపురం శ్రీనివాస్‌నగర్ కాలనీలోని సండే మార్కెట్‌లో దసర పండగను పురస్కరించుకుని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ సొంత ఖర్చులతో ప్రత్యేకంగా తయారు చేయించిన రావణాసురుడి దహన కార్యక్రమం ఆనందోత్సవాలమధ్య జరుపుకున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుక ప్రాంతంలో హవాయి స్టాండ్, మల్లెల్ల పందరి, రన్నింగ్ వీల్, కర్వుడ్ వీల్, ఈద చెట్టు, స్నేక్‌లు చూపరులను ఆకట్టుకున్నాయి. అంతకు ముందు మహిళలు కార్పొరేటర్‌తో పుష్పనగేష్‌తో కలిసి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆలూరి గోవింద్, సర్కిల్ అధ్యక్షులు పరమేష్, శ్రీనివాస్ గౌడ్, సోను గౌడ్, ఆయా కులాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



శివంపేటలో రావణాసురుడి దిష్టిబొమ్మను దగ్ధంచేస్తున్న దృశ్యం



రామచంద్రాపురంలోని సండే మార్కెట్ వద్ద రావణాసురుడిని దహనం చేస్తున్న కార్పొరేటర్

**నాగల్‌గిద్దలో...**

**నాగల్‌గిద్ద, అక్టోబరు 24, ప్రభాతవార్త:** విజయదశమి (దసరా పండగ) వేడుకలను సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి జమ్మ ఆకులు తీసుకుని ఇండ్లకు చేరుకున్నారు. జమ్మిఆకులను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు అందచేసి శుభాకాంక్షలు తెలిపుకున్నారు.

**న్యాల్‌కల్‌లో భవాని మాత ఊరేగింపు**

**న్యాల్‌కల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో భవాని మాత ఊరేగింపును భక్తి శ్రద్దలతో సోమవారం రాత్రికి ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని భవాని మాత ఆలయంలో భవాని మాత ఉత్సవ విగ్రహానికి నవరాత్రుల్లో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆవనాయితీగా వస్తోంది. నవరాత్రులు ఆలయానికి వచ్చి అమ్మవారికి దర్శించుకోలేని భక్తులకు దర్శనం ఇచ్చేందుకు నవమి నాటి రాత్రికి అందంగా అలంకరించిన పల్లకిలో గ్రామంలోని పుర వీధులుగుండా ఊరేగిస్తూ ఉంటారు. అమ్మవారి ఊరేగింపు ఇంటి ముందుకు రాగానే భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించికుంటూ ఉంటారు. దసరా తరువాత వచ్చే పూర్ణిమవరకు అమ్మవారు నిద్రలో విశ్రాంతి తీసుకుంటారు. పౌర్ణమి పర్వదినం రోజుల ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మరో మారు గ్రామంలోని పురవీధుల గుండా పల్లకిలో ఊరేగుతూ భక్తులకు అమ్మవారు దర్శనం ఇస్తూ ఉంటారు.

**ఖేడ్‌లో...**

**నారాయణఖేడ్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంతోపాటు ఆయా గ్రామాల్లో దసరా పండుగను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం నుంచి చిన్న లు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మంగళవారం ఆయా గ్రామాల నుంచి ప్రజలు నారాయణఖేడ్‌కువచ్చి ఆయా పార్టీల నాయకులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా గ్రామాల వారు ఖేడ్‌కు ప్రజలు భారీ సంఖ్యలో భజాభజంత్రీలతో రావడంతో ఖేడ్ పట్టణం జనంతో కిక్కిరిసి పోయింది.

**మెదక్‌లో...**

**మెదక్ అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** చెడుపై మంచి సాధించిన విజయానికి నిదర్శనం విజయదశమి అని మెదక్ మున్సిపల్ చైర్మన్, ఉత్సవ కమిటీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ అన్నారు. సోమవారం దసరా పండుగను మెదక్ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ నూతన వస్త్రాలు ధరించి పట్టణంలోని జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి, ఒకరికి ఒకరు జమ్మి ఆకులు ఇచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం జూనియర్ కళాశాలలో రావణ దహనం నిర్వహించారు. ప్రజలు భారీగా తరలి వచ్చి రావణ దహనాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, కమిటీ సభ్యులు కొండన్ సురేందర్‌గౌడ్, కౌన్సిలర్ దొంతి లక్ష్మి ముత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కౌల్చారంలో...**

**కౌల్చారం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** కౌల్చారంలో దసరా వేడుకలను ప్రజలు కొలాహలంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం ప్రజలు నూతన వస్త్రాలు ధరించి గ్రామ పొలిమేరల్లోకి వెళ్లి పాలపిట్టను దర్శించుకున్నారు. ఆలయాల్లో వాహన పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘమిత్ర, ఛత్రపతి యువజన సంఘం, దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని శివాలయం నుండి పురవీధుల గండా ధ్వజారోహణాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం హనుమాన్ ఆలయంపై ధ్వజాన్ని ప్రతిష్టించారు. జమ్మి చెట్టకు పూజలు చేశారు. అనంతరం ఒకరికొకరు బస్టాండ్, హనుమాన్ ఆలయాల వద్ద యువకులు, ప్రజలు బంగారం ఇస్తూ అలైబలై తీసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే శివాలయం, వీరభద్ర స్వామి ఆలయాల వద్ద వాహనాలకు పూజలు నిర్వహించారు. గ్రామం నుండి మహిళలు అధిక సంఖ్యలో హనుమాన్, దుర్గమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కరెంట్ ఉమారాజాగౌడ్, ఎంపీటీసీ పాల్వంచ అరుణ కృష్ణాగౌడ్, జూలకంటి సంగమేశ్వర్(కండక్టర్), మనోహర్, వడ్ల ప్రభాకర్, వెంకటేశం, నర్సింలు, శేఖర్, నాగేందర్, నర్సప్ప, శ్రీనివాస్, నాగయ్య, రాజు, చెన్నయ్య, శ్రీశైలం, అశోక్, సుదర్శన్, నర్సింలు, అర్జున్, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజిరెడ్డి, ఆంజనేయులు, లంబడి శ్రీనివాస్, నారాగౌడ్, బ్రహ్మాచారి, శ్రీధర్, ఉపేందర్‌గౌడ్, వెంకాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నరేష్, మల్లేష్, వీరేశం, వై. కృష్ణ, తమ్మలి రాజు, సాతెల్లి రాజు, భూమేష్, శ్రీధర్, చౌరిగారి చిన్నరాములు,లక్ష్మణ్, యాదగిరి, బాలయ్య, సాయికుమార్, భాస్కర్, భూమేష్, కిట్టూ, అరుణ్, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్‌గౌడ్, వడ్ల శ్రీనివాస్, బ్రహ్మాచారి, సాతెల్లి అంజయ్య, చాకలి యాదగిరి, మల్లేశం, సాయి కిరణ్, గంగసాని రాజిరెడ్డి, రాజేందర్‌గౌడ్, పరమేశ్వర్‌రెడ్డి, శ్రీశైలం, కిరణ్‌గౌడ్, పాంద్ర శ్రీనివాస్, సాతెల్లి లక్ష్మీనారాయణ, వనమాల అనిల్, శ్రీధర్, దొంకెన స్వామి, పాల్వంచ శ్రీనివాస్‌గౌడ్, తమ్మలి అనంతరాజు, బొజ్జ వెంకటరమణ, పాల్వంచ కృష్ణాగౌడ్, జూలకంటి సంగమేశ్వర్, శ్రీధర్, చౌరిగారి కిషన్, ఎండుగుల కృష్ణ, బొజ్జ సంతు, పాంద్ర రాము, చౌరిగారి సంతోష్, తిమ్మనగారి అరుణ్, చౌరిగారి శ్రీనివాస్, సాయికుమార్, ర్యాగల్ల ఆనంద్, మల్లేశం, పోచయ్య, సామల శ్రీనివాస్, అయ్యం లక్ష్మణ్, తిమ్మనగారి ఆంజనేయులు జటబోయిన శ్రీశైలం, సంఘమిత్ర యువజన సంఘం సభ్యులు, ఛత్రిపతి యువజన సంఘం సభ్యులు, దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

**మండల వ్యాప్తంగా...**

మండలపరిధిలోని అన్ని గ్రామాల్లో దసరా వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళల్లో ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నర్సాపూర్‌లో ఘనంగా విజయ దశమి వేడుకలు

### ప్రత్యేకాకర్షణగా నిలిచిన రావణదహనం

**నర్సాపూర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం విజయదశమీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నర్సాపూర్ పట్టణంలో రావణదహనం కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. విజయదశమీ వేడుకల్లో భాగంగా మొదటగా పుర ప్రముఖులు మార్కెట్ రోడ్డులోని హనుమాన్ ఆలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జంబిచెట్టు వద్దకు వెళ్లారు. మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్‌తో పాటు పలువురు పుర ప్రముఖులు జమ్మిచెట్టుకు పురోహితులు హరిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలాయ్‌బలాయ్ తీసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపకుంటూ పాలపిట్టను దర్శించుకున్నారు. సాయంత్రం హిందువాహిని ఆధ్వర్యంలో ధర్మశాలలో రావణదహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే మండలంలోని ప్రజలు దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 24,ప్రభాతవార్త:** విజయదశమి వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉద్యోగ ఉపాధి నిమిత్తం ఎక్కడెక్కడో ఉన్నవారు సైతం సొంతూళ్లకు చేరుకొని బంధుమిత్రులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసర పండుగన జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి పాలపిట్టను దర్శించుకుని ఊరూ,వాడ ముస్తాబై శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాలకు చేరుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఒకరి ఒకరు ఆలింగనం చేసుకుంటూ నమస్కారంతో దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## టిహబ్‌ను సందర్శించిన గీతం ఫార్మసీ విద్యార్థులు

**పటాన్‌చెరు, అక్టోబర్ 24,ప్రభాతవార్త:** గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు హైదరబాద్‌లోని టీ హబ్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనను స్కూల్ ఆఫ్ ఫార్మసి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి హేమ సమన్వయం చేయగా, డాక్టర్ పవన్ కుమార్ సహకరించారు. ఈ సందర్భంగా గీతం ఫార్మసీ విద్యార్థులు టీ-హబ్‌లో పరిశ్రమ నిపుణులతో ముఖాముఖి నిర్వహించారు. టీ-హబ్ ఈవెంట్స్ టీమ్ కె వినయ్ ఫెసిలిటిస్ వైస్ ప్రసిడెంట్, మోటివేషనల్ స్పీకర్ టీ శ్రీనివాస్ సంస్థ ఏర్పాటుతో పాటు దాని కార్యకలాపాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటి రామారావు దూరదృష్టిని టీ-హబ్ ఏర్పాటులో క్రియాశీల పాత్రను వారు తెలియజేశారు. గీతం విద్యార్థులు టీ-హబ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వ్యవస్థాపకులుగా మారిన వారి నుండి మేటిరియల్‌ని కూడ వారు సేకరించారు. వారి ఆలోచనలు ఎలా కార్యరూపం దాల్చాయి మరియు విజయవంతంగా మార్కెట్‌లోకి ఎలా ప్రవేశించాయో తెలుసుకున్నారు. నిజజీవిత విజయ కథనాలు ఔత్సాహితక ఫార్మసిస్ట్‌లను ప్రేరెపించాయి. ఈ సందర్శనలో టీ-హబ్ సౌకర్యాలు మరియు పని ప్రదేశాలు చూడటమే కాకుండా, స్టార్టప్‌లు మరియు యువ పారిశ్రామిక వేత్తల అంకిత భావం మరియు ఆవిష్కరణలను ప్రత్యక్షంగా చూడటం గీతం విద్యార్థులతో వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణల పట్ల మక్కువను పెంచింది. ఈ యాత్రను విజయవంతం చేసేందుకు సహకరించిన టీ-హబ్ సీఈవో శ్రీనివాసరావు, మహంకాళి డాక్టర్ హేమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన తన విద్యార్థులకు సుసంపన్నమైన అనుభూతిని కల్గించిందని, ఆవిష్కరణలు మరియు వ్యవస్థాపకత గురించి తెలుసుకోవడానికి సహాయపడిందన్నారు. తదుపరి తరం వినూత్న ఫార్మసిస్ట్‌లను పెంపొందించాలనే తమ నిబద్ధతను ఈ పర్యటన బోలపేతం చేసిందని ఆమె అన్నారు.



దసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

## దసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**పటాన్‌చెరు, అక్టోబర్ 24,ప్రభాతవార్త:** పట్టణంలోని మైత్రి స్టేడియంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన దసరాసంబరాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిహెచ్ఎంసీ కార్యాలయం వద్ద నిర్వహించిన ద్వజారోహణలో, పాల్గొని శమీపూజలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులతో కలిసి మైత్రి స్టేడియంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించి దసరా పండుగ సందర్భంగా ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, నందీశ్వర్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పోరేటర శంకర్‌యాదవ్, సపానదేవ్, పట్టణ పుర ప్రముఖులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**అమీన్ పూర్‌లో...**

మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో దసరా సందర్భంగా మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గుట్టపైన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుగా నిర్వహించే విజయదశమి వేడుకలను మున్సిపల్ పరిధిలో ప్రజల సమక్షంలో నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.

### ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన

## సర్పంచుల ఫోరం అధ్యక్షులు, నాయకులు

**పాపన్నపేట, అక్టోబర్ 24,ప్రభాతవార్త:**

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని మంగళవారం కొత్తపల్లి సర్పంఛ జగన్, బాచారం సర్పంచి వెంకట్ రాములు, రాములు కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం మెదక్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంకు వెళ్లి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఏడుపాయల డైరెక్టర్ మనోహర్, రాజు, రాము, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచులు



దుర్గామాత శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

## కౌల్చారంలో కనుల పండుగగా దుర్గామాత నిమజ్జనం

**కౌల్చారం, అక్టోబర్24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మఠంలోని శివాలయం, వీరభద్ర స్వామి ఆలయాలలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత నిమజ్జన కార్యక్రమం మంగళవారం కన్నుల పండుగగా సాగింది. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన ఈ శోభాయాత్ర గ్రామంలో ప్రధాన వీధుల గుండా అమ్మవారిని డప్పుచప్పుళ్ల, డీజే పాటలు, చిన్నారుల నృత్యాల మధ్య దుర్గామాత నిమజ్జనం కొలాహలంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాలుగా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం కోతుల చెరువులో అమ్మవారిని నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచి కరెంట్ ఉమా రాజాగౌడ్, చౌరిగారి భాస్కర్, మల్లేశం, సంతు, లాచ్చయ్య, రమేష్, రాజేందర్‌గౌడ్, జూలకంటి సంగమేశ్వర్, నింగోల్ల చెన్నయ్య, నాగురి మనోహర్, వడ్ల ప్రభాకర్, పాంద్ర వెంకటేశం, చౌరిగారి చిన్నరాములు, కిషన్, జూలకంటి నాగేందర్, అశోక్, భూమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, తమ్మలి సంతోష్, శివకుమార్‌గౌడ్, ముత్యం ప్రవీణ్, సిద్ధిరాములు, గంగసాని రాజిరెడ్డి, నాగురి మురళి, జోగిపేట సిద్ధిరాములు, చౌరిగారి శ్రీనివాస్, జూలకంటి సంగమేశ్వర్, అంజయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మండల వ్యాప్తంగా...**

కౌల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గమాత విగ్రమాలను మంగళవారం ఊరేగింపుతో తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## వెల్దుర్తిలో ఘనంగా విజయ దశమి వేడుకలు

**వెల్దుర్తి, అక్టోబర్24 ప్రభాతవార్త:** ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా విజయదశమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజలందరూ నూతన వస్త్రాలు ధరించి పాలపిట్ట కోసం డప్పుచప్పుళ్లతో శివారు పొలాల్లోకి వెళ్లారు. అక్కడ పాలపిట్టను చూసి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి ఆకులను ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. కాగా మండలంలోని ప్రజాప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నర్సింలు, సత్యనారాయణలతో పాటు పాలువురు పాల్గొన్నారు.



మదన్‌రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు